Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

బుధవారం, అక్టోబరు 1, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రధానికి అరుదైన గౌరవం, మెలోని ఆత్మకథకు మోదీ ముందుబాట

హైదరాబాద్, సెప్టెంబర్ 30, వాయిస్ టుడే) : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని రాసిన 'ఐ యామ్ జార్జియా - మై రూట్స్, మై ప్రిన్సిపుల్స్' అనే పుస్తకానికి సంబంధించి భారతీయ ఎడిషన్ ముందుమాటను ప్రధాని మోదీ రాశారు. జార్జియా మెలోనిని దేశభక్తురాలు, తనకు అద్భుతమైన సమకాలీన నాయకురాలు అని ముందుమాటలో నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని త్వరలో రూపా పబ్లికేషన్స్ భారతదేశంలో విడుదల చేయనుందని సమాచారం. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని జ్ఞాపకాలను



# భారత్‌లో పెట్టుబడులకు అత్యుత్తమ రాష్ట్రం ఏపీ

### పెట్టుబడులను ఆకర్షించడంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది

### వివిధ రంగాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు

### విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలు రావాలి

### సీఐఐ పార్టనర్షిప్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఢిల్లీ: భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపు నిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం." అని సీఎం చెప్పారు.



### మాట ఇస్తే నిలుపుకోవడం

# కాంగ్రెస్‌కే సాధ్యం

### తెలంగాణ మొదలు బీసీ రిజర్వేషన్,లు ఇందుకు ఉదాహరణం

### బీజేపీ, బీఆర్ ఎస్ లు ఒకటేనని కలిసి సంసారం చేస్తున్నాయి

### మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ ఎస్ నాయకులు

### స్థానిక ఎన్నికల్లో 80%శాతంకు పైగా సీట్లు గెలుచుకుంటాం

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ సెప్టెంబర్ 30 : మాట ఇస్తే నిలుపుకోవడం కాంగ్రెస్ కే సాధ్యమని టీపీసీసీ అధ్యక్షులు, మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణ మొదలు బీసీ రిజర్వేషన్,లు ఇందుకు ఉదాహరణంగా అయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ అనేది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కమిట్మెంట్ గా మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. బీజేపీ, బీఆర్ ఎస్ లు ఒకటేనని కలిసి సంసారం చేస్తున్నాయని తెలిపారు. అవి రెండు ఒకటై కుట్ర పూరితంగా కాంగ్రెస్ పై విష ప్రచారం చేస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్

(మిగతా 2వ పేజీలో)

# ఎన్నికలు జరిగేనా..

### కోర్టు ఆదేశాలు కండిషన్స్ అప్లై

### మరోసారి సీన్ రిపీట్ అవుతుందా




హైదరాబాద్, సెప్టెంబర్ 30, (వాయిస్ టుడే)

ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు. ఏడాదిగా స్థానిక సమరం తెలంగాణలో హీటెక్కిస్తోంది. ఎప్పుడు రేపోమాపో ఎన్నికలన్నట్లుగానే డెవలప్‌మెంట్స్ కనిపిస్తూ వస్తున్నాయ్. కానీ ఈ సారి ఇంకా డిఫరెంట్ సినారియో ఉంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ..2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది.ఓ వైపు రిజర్వేషన్ల పెంపు అంశం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే..ఇటు తెలంగాణ ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్..అదే రోజు నామినేషన్లు ప్రారంభమవుతాయని ఎస్ఈసీ తెలిపింది. అయితే ఇప్పటికే రిజర్వేషన్ల కోటా 50శాతం దాటడంపై హైకోర్టు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన హైకోర్టు..తదుపరి విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న కోర్టు ఇచ్చే ఆదేశాలే లోకల్ బాడీ ఎన్నికల ఉన్నట్లా..లేనట్లా అనేది తేల్చనుంది.రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు..కావాలంటే ఎన్నికలను వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు.? 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదన్న విషయం తెలియదా..? అంటూ ప్రశ్నించింది కోర్టు. ఈ సందర్భంగా గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు తీర్పులనూ హైకోర్టులో ప్రస్తావించారు పిటిషనర్ తరఫు న్యాయవాది.అయితే సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిందన్న విషయాన్ని లేవనెత్తారు అడ్వకేట్ జనరల్. దీంతో అవసరమైతే మరో 2, 3నెలల సమయం కోరుతూ అఫిడవిట్ వేసుకోవాలని సలహా

(మిగతా 2వ పేజీలో)

# తెలుగు సినిమాకు షాక్ ఇచ్చిన ట్రంప్



విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్ (పన్ను) వసూలు

న్యూ డిల్లీ/హైదరాబాద్ సెప్టెంబర్ 30 : తెలుగు సినిమా ఇండస్ట్రీకు గట్టి ఎదురుదెబ్బ తగలబోతోంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం వల్ల, ఇండియన్ మూవీలకు, ముఖ్యంగా తెలుగు సినిమాలకు అమెరికా మార్కెట్‌లో పెద్ద నష్టం వచ్చే అవకాశముంది. డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించిన నిర్ణయం ప్రకారం, అమెరికాలో విడుదలయ్యే విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్ (పన్ను) వసూలు చేయాలని నిర్ణయించారు. అంటే, భారతదేశంలో నిర్మించిన సినిమాలను అమెరికాలో విడుదల చేయాలంటే డబుల్ ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ప్రస్తుతం అమెరికాలో తెలుగు సినిమాలకు భారీ ఆదరణ ఉంది. ఓవర్సీస్ మార్కెట్ నుంచి వచ్చే కలెక్షన్లలో 75-80% వరకు నార్త్ అమెరికా నుంచే వస్తుంది.పుష్ప2 360 కోట్లు, బాహుబలి 2 180 కోట్లు, కల్కి 2898 AD - 165 కోట్లు, RRR - 133 కోట్లు, OG - 45 కోట్లు, మిరాయ్ 26 కోట్లు ఇలా సంవత్సరానికి రూ. 1500 కోట్ల పైగా తెలుగు సినిమాలు అమెరికా నుంచే సంపాదిస్తున్నాయి. ఈ 100% టారిఫ్ వల్ల ఈ మొత్తం దాదాపు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం అమెరికాలో తెలుగు సినిమా టికెట్ ధర $12-$%20 ఉంటుంది. 100% టారిఫ్ వేస్తే, ఈ ధరలు రెండింతలు కావాలి. దాంతో ప్రేక్షకులు సినిమా చూడటం తగ్గిపోతారు. ఇంకా, కలెక్షన్లలో సగం ట్యాక్స్‌గా పోతే, డిస్ట్రిబ్యూటర్లు సినిమాలను కొనడం ఆపివేస్తారు. దీనివల్ల తెలుగు సినిమాలకు అమెరికాలో విడుదల అవడం కష్టమవుతుంది.ఇప్పటికే చిన్న సినిమాలకు థియేటర్లలో, ఓటీటీలో అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఇలాంటి టైమ్‌లో ఓవర్సీస్ నుంచే కొంత ఆదాయం వస్తోంది. ఉదాహరణకు

(మిగతా 2వ పేజీలో)

# ఐఏఎస్‌లపై మంత్రుల గుర్రు

### సీఎంకు కంప్లయింట్

హైదరాబాద్, సెప్టెంబర్ 30, (వాయిస్ టుడే)




అంతా మేమే. అమాత్యులైనంత మాత్రాన వాళ్లు చెప్తే వినాలా..వాళ్లకు ఏం తెలుసు. మా డైరెక్షన్స్ ప్రకారమే వాళ్లు నడుచుకోవాలి. ఇది తెలంగాణలోని కొందరు ఐఏఎస్, ఐపీఎస్ ల తీరు అంటూ..సెక్రటేరియట్ లో గుసగుసలు మొదలయ్యాయి. మంత్రుల ఆదేశాలను బ్యూరోక్రాట్స్ పిచ్చ లైట్ తీసుకుంటున్నారట. పైగా మీకేం తెలుసు అన్నట్లుగా నేరుగా మంత్రులతోనే మాట్లాడుతున్నారట. మంత్రులకే సలహాల మాదిరిగా క్లాసులు పీకుతున్నారట కొందరు అధికారులు. మంత్రి అంటే. సీఎం తర్వాత ప్రభుత్వంలో కీలక ర్యాంకున్న నేత. రెండు మూడు శాఖలు మంత్రి పరిధిలోనే ఉంటాయి. మంత్రులుగా వాళ్లకు కొత్త అయినా, పాత వాళ్లు అయినా ఆయా శాఖలకు వారే బాసులు. వారి నిర్ణయాలను అమలు చేయాల్సిన బాధ్యత బ్యూరోక్రాట్స్ ది. ఓఎస్డీలు, పీఎస్‌లు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ..అమాత్యుల ఆర్డర్స్ ప్రకారం నడుచుకోవాల్సిందే. ఎక్కడైనా ఇదే జరుగుతుంటుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారట. అసలు మంత్రులకు ఏమీ తెలియదు.. వాళ్లు చెప్పినట్లు తాము పని చేసేది ఏంటన్నట్లు బిహేవ్ చేస్తున్నారట. ఒకవేళ ఫస్ట్ టైమ్ మినిస్టర్స్‌గా ఉన్నవాళ్లకు కొన్ని విషయాలు తెలియకపోయినా..అమాత్యులకు బ్యూరోక్రాట్స్ సలహాలు, సూచనలు ఇవ్వడం కామన్. వారికి అర్థమయ్యేలా ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన బాధ్యత కూడా సెక్రటరీలదే.కానీ ఈ మధ్య కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కం మంత్రికి చేదు అనుభవం ఎదురైందట. మంత్రి ఫోన్ చేసిన సందర్భంలో ఓ సీనియర్ ఐఏఎస్ ఫోన్‌లో మాట్లాడిన తీరు ఆ మంత్రి పేషీలో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి అనే హెూదాను గౌరవించకుండా, ఆ ఐఏఎస్ ఇష్టానుసారంగా మాట్లాడటంతో మంత్రి ఇబ్బంది పడ్డారని..ఆ సమయంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యే కదాని అందరి ముందు స్పీకర్ ఫోన్‌లో మాట్లాడటమే ఆ అమాత్యుని పరువు పోయేలా చేసిందనే టాక్ నడుస్తోంది.ఓ కొత్త మంత్రి శాఖకు చెందిన ఫైల్స్ ఆ శాఖ సెక్రటరీ దగ్గర చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే క్లియర్ చేయాలని చెప్పేందుకు

(మిగతా 2వ పేజీలో)



# మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

### పాల్గొన్న మంత్రులు పొన్నం, అడ్లూరి, వివేక్

హైదరాబాద్ : తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద హబీబ్ ఫాతిమా నగర్ కమ్యూనిటీ హాల్లో "ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి" పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకట్ స్వామి పంపిణీ చేసారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు,

(మిగతా 2వ పేజీలో)

# గిలగిలలాడుతున్న రూపాయి

ముంబై, సెప్టెంబర్ 30 : భారత రూపాయి మంగళవారం (సెప్టెంబర్ 30) కొత్త ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది. కొద్ది రోజుల క్రితం నెలకొల్పిన మునుపటి రికార్డును అధిగమించింది. భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య వివాదాలు అమెరికా డాలర్ కు బలమైన డిమాండ్ ను పెంచాయి. ఇది రూపాయి మారకంపై ఒత్తిడిని పెంచింది. డాలర్ తో పోలిస్తే భారత కరెన్సీ రూ. 88.80 కు పడిపోయింది. గత వారం కనిష్ట స్థాయి 88.7975 కంటే దిగువకు పడిపోయింది.డాలర్ మరోసారి బలమైన పునరాగమనం చేసింది. ఇది భారత రూపాయిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపింది. మంగళవారం, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 88.80కి పడిపోయింది. ఇది ఇప్పటివరకు అత్యంత కనిష్ట స్థాయి. గత వారం నెలకొల్పిన రికార్డును ఈసారి బద్దలు కొట్టింది. ఈ క్షీణతకు అతిపెద్ద కారణం భారతదేశం-యునైటెడ్ స్టేట్స్ మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలే కారణమంటున్నారు ఆర్థిక నిపుణులు. దీని వల్ల డాలర్‌కు డిమాండ్ పెరిగింది. ఇతర దేశాల కరెన్సీలతో పాటు రూపాయి కూడా క్షీణించింది.భారతదేశం మాత్రమే కాదు, మొత్తం ఆసియా ఆర్థిక వ్యవస్థపై డాలర్ ప్రభావం చూపింది. రూపాయితో పాటు, ఇతర ఆసియా దేశాల కరెన్సీలు కూడా ప్రభావితమయ్యాయి. దక్షిణ కొరియా, థాయిలాండ్, ఇండోనేషియా, సింగపూర్, చైనా, జపాన్ కరెన్సీలు కూడా స్వల్పంగా తగ్గాయి. ఇది భారత్ పాటు ఆసియా ఆర్థిక వ్యవస్థను ఒత్తిడిలోకి నెట్టినట్లు స్పష్టవుతోంది.ఇదిలావుంటే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వాణిజ్యానికి సంబంధించి ఒక కీలక ప్రకటన చేశారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయని దేశాల వస్తువులపై భారీ పన్నులు విధించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అమెరికా వెలుపల తీసిన ప్రతి చిత్రానికి 100% పన్ను విధించాలని కూడా ఆయన అన్నారు. ట్రంప్ ప్రకటన మార్కెట్‌ను మరింత ఆందోళనకు గురిచేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యాపారాలు ఇప్పుడు అమెరికా నుండి దూరం కావడం ప్రారంభమయ్యాయి. ఇది భారతదేశంపై కూడా తీవ్ర ప్రభావం చూపవచ్చు.గత వారం భారత ఆర్థిక వ్యవస్థను అంతగా ఆకట్టుకోలేకపోయింది. ట్రంప్ మొదట %ఎ-1దీ% వీసా ఫీజులను పెంచారు. ఇది మన ఐటీ రంగానికి దెబ్బ. ఆ తర్వాత ఆయన భారతీయ ఔషధాలపై పన్నును ప్రకటించారు. దీంతో స్టాక్ మార్కెట్ కుప్పకూలింది మరియు సెన్సెక్స్ వారానికి 2,000 పాయింట్లకు పైగా పడిపోయింది. అటు రూపాయి కూడా 88.7175 వద్ద ముగిసింది. ఇది ఆ సమయంలో దాని అత్యల్ప స్థాయి. ఇప్పుడు, కొత్త రికార్డు బద్దలైంది.ద్రవ్యోల్బణం పెరుగుతుంది: రూపాయి బలహీనపడినప్పుడు, దిగుమతి చేసుకున్న వస్తువులు మరింత ఖరీదు అవుతాయి. ఇందులో పెట్రోల్, డీజిల్, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, వంట నూనె వంటి వస్తువులపై ప్రభావం చూపుతుంది. రవాణా ఖర్చులు



పెరుగుతాయి. మార్కెట్లో ఉన్న ప్రతిదాని ధర పెరుగుతుంది.ప్రయాణం, సరుకు రవాణా భారం: విదేశాల నుండి చాలా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుంది. రూపాయి పడిపోయినప్పుడు, పెట్రోల్, డీజిల్ మరింత ఖరీదు కానున్నాయి. ఇది బస్సులు, టాక్సీలు, ట్రక్కులపై ప్రభావం చూపుతుంది. మీరు ప్రయాణిస్తున్నా లేదా వస్తువులను ఆర్డర్ చేస్తున్నా, ప్రతిదీ ఖరీదుగా మారుతుంది.విదేశీ వస్తువులపై ప్రభావం: మనం మందులు, స్మార్ట్‌ఫోన్‌లు, డ్రై ఫ్రూట్స్ సహా అనేక ఎలక్ట్రానిక్స్ వస్తువులను విదేశాల నుండి కొంటాము. రూపాయి బలహీనపడితే, వీటిని దిగుమతి చేసుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. సాధారణ ప్రజలు వాటిని భరించలేకుండా పోతుంది.పెరగనున్న రుణ భారం: రుణాలు తీసుకోవడం మరింత భారం అవుతుంది. ప్రభుత్వం, పెద్ద కంపెనీలు తరచుగా విదేశాల నుండి రుణాలు తీసుకుంటాయి. రూపాయి బలహీనపడినప్పుడు, ఆ రుణాలను తిరిగి చెల్లించడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. ఇది ప్రభుత్వ ఖర్చులను పెంచుతుంది. అధిక వడ్డీ రేట్లకు దారితీయవచ్చు. ఇది మీ గృహ రుణం, కారు రుణం, ఇతర రుణ %జువీ×% లను ప్రభావితం చేయవచ్చు

## నా వాళ్లపై ఎందుకు.. నాపై కక్ష తీర్చుకోండి: విజయ్

కరూర్ తొక్కిసలాట సంఘటనపై సినీనటుడు, టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ తొలిసారి స్పందించారు. ఘటన తర్వాత అనుభవించిన మనోవ్యధ వెల్లడించారు. అదే సమయం త్వరలో నిజాలు బయటపడతాయి కరూర్ ఘటనపై టివికె చీఫ్ విజయ్ వీడియో సందేశం నా హృదయం విలవిలాడిపోతోంది సురక్షిత ప్రాంతంలో సభ జరిగేందుకు పోలీసుశాఖను అభ్యర్థించా ఉద్రిక్తత తలెత్తుతుందనే ఇప్పటి వరకు మళ్లీ కరూర్ వెళ్లలేదు కరూర్‌లోనే ఎందుకు ఈ ఘటన జరిగింది? సిఎం స్టాలిన్‌పై విమర్శలు చెన్నై : కరూర్ తొక్కిసలాట సంఘటనపై సినీనటుడు, టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ తొలిసారి స్పందించారు. ఘటన తర్వాత అనుభవించిన మనోవ్యధ వెల్లడించారు. అదే సమయంలో సిఎం స్టాలిన్‌పైనా విమర్శలు ఎక్కుపెట్టారు. తన జీవితంలో అలాంటి సంఘటనను ఎదుర్కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వైపు ఎటువంటి తప్పు లేకపోయినా కేసు నమోదు చేశారని వ్యాఖ్యానించారు. 'నా జీవితంలో ఇంతటి బాధ ఎన్నడూ పడలేదు. నా హృదయం విలవిల్లాడిపోతోంది. ప్రచారంలో నన్ను చూసేందుకు జనం భారీగా తరలి వచ్చారు. నాపై వారు చూపుతున్న ప్రేమకు నేను ఎప్పుడూ కృతజ్ఞుడిని. అదే సమయంలో వారి భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలకు సురక్షితమైన ప్రాంతంలో సభ జరగాలనే నేను కోరుకున్నాను. అదే విషయమై పోలీస్ శాఖను అభ్యర్థించాను. కానీ జరగకూడనిది జరిగింది. అంతకు ముందు మేం ఐదు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించాం. కానీ ఒక్క కరూర్ లోనే ఎందుకు ఇలా జరిగింది. ప్రజలకు నిజం తెలుసు. వారంతా చూస్తున్నారు. నేను కూడా మనిషినే. ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తుందనే నేను అక్కడ పర్యటించలేదు. త్వరలోనే వారిని కలుస్తా. కరూర్ ప్రజలు నిజాలు మాట్లాడినప్పుడు దేవుడే అలా మాట్లాడినట్టు అనిపించింది. త్వరలో అన్ని నిజాలు బయటకు వస్తాయి. మేం ఎలాంటి తప్పులు చేయకపోయినా, పార్టీ నాయకులు, స్నేహితులు, సోషల్‌మీడియా వినియోగదారుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు' అని తన వీడియో సందేశంలో విజయ్ పేర్కొన్నారు. 'సీఎం సర్.. మీరు నాపై కక్ష తీర్చుకోవాలంటే నన్ను ఏదైనా చేయండి' అన్నారు. తాను ఇంట్లో కానీ, ఆఫీస్‌లో కానీ ఉంటానని, కానీ తన ప్రజల జోలికి వెళ్లొద్దన్నారు. తానేమీ తప్పు చేయలేదన్నారు. తన రాజకీయ జీవితం మరింత ఉత్సాహంతో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం రాత్రి కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

## అమెరికా మా చేతులు కట్టేసింది



2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత అప్పటి యుపిఎ ప్రభుత్వం తీవ్ర అంతర్జాతీయ ఒత్తిడి, అలాగే విదేశాంగ మం త్రిత్వ శాఖ వైఖరి కారణంగా పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చు న్యూఢిల్లీ: 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత అప్పటి యుపిఎ ప్రభుత్వం తీవ్ర అంతర్జాతీయ ఒత్తిడి, అలాగే విదేశాంగ మం త్రిత్వ శాఖ వైఖరి కారణంగా పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకోకూడదని నిర్ణయించుకుందని మాజీ కేంద్ర హోం మంత్రి పి. చిదంబరం వెల్లడించారు. 'ప్రతీకారం నా మనసులోకి వచ్చింది' అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అంగీకరించారు. అయితే ప్రభుత్వం సైనిక చర్యకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుందన్నారు. 175 మంది ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడుల త ర్వాత కొద్ది రోజులకే కేంద్ర హోం మంత్రిగా చిదంబరం బాధ్యతలు తీసుకున్నారు. 'యుద్ధం చేయొద్దు' అని ప్రపంచం మొత్తం ఢిల్లీపైకి వచ్చిందని ఆయన ఓ వార్తా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. కాగా దీనిపై బిజెపి నాయకులు 'చాలా ఆలస్యంగా అంగీకరించారు' అని విమర్శించారు. 'నేను బాధ్యతలు స్వీకరించిన రెండు మూడు రోజులకే అమెరికా విదేశాంగ మంత్రి అయిన కొండోలీజా రైస్ నన్ను, ప్రధానిని కలవడానికి విమానంలో వచ్చారు. అది కూడా %ూశ్రీంశీ =ము౦% - ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం.. 31 మంది మృతి 'దయచేసి స్పందించొద్దు' అని చెప్పడానికి. 'ఇది ప్రభుత్వం తీసుకునే నిర్ణయం' అని నేను ఆమెకు తెలిపాను. ఎటువంటి అధికారిక రహస్యాన్ని తెలుపకుండా, ప్రతీకారం తీర్చుకోవాలన్న ఆలోచన నా మనసులో వచ్చింది' అని ఆయన అంగీకరించారు. 2008 నవంబర్ 26న లష్కరే తోయిబాతో అనుబంధం ఉన్న 10 మంది పాకిస్థానీ ఉగ్రవాదుల బృందం ఛత్రపతి శివాజీ మహారాజ్ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్‌మహల్ ప్యాలెస్, టవర్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, కామా హాస్పిటల్, నారిమన్ హౌస్‌లపై దాడులు చేసి విధ్వంసం సృష్టించింది. ముంబై పోలీసులు అజ్మల్ కసబ్ అనే ఉగ్రవాదిని పట్టుకున్నారు. తర్వాత అతడిని 2012లో ఉరితీశారన్నది తెలిసిన విషయమే.

## మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

పార్సీలు ఒ జైనులు వంటి మైనారిటీ వర్గాలకు చెందిన బాలికలు, నిరాశ్రయులు, విడాకులు తీసుకున్నవారు, అనాథలు, వితంతువులు మొదలైన మైనారిటీ మహిళల అభ్యున్నతి మరియు సంక్షేమం కోసం ఇందిరమ్మ  కుట్టు యంత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. మొదటి దశలో మైనారిటీ మహిళా శక్తి పథకం కింద అర్హులైన మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కార్పొరేషన్ (10,490) కుట్టు యంత్రాలను పంపిణీ , రెండవ దశలో రాష్ట్రవ్యాప్తంగా 33,750 కుట్టు యంత్రాల పంపిణీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ జిల్లాలోని మైనారిటీ మహిళా దరఖాస్తుదారులకు "ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి" పథకం కింద 3,500 కుట్టు యంత్రాల పంపిణీకి కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 10 ఏండ్ల పాలన లో కేసీఆర్ బాకీ కార్డులు పోస్టర్ విడుదల చేయడం జరిగిందని  అన్నారు.

ఈ కార్యక్రమంలో  రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బెగ్ ఖాద్రి,  మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మేతుల్ల హుస్సేనీ, రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి,  మైనార్టీ కార్పొరేషన్ ఎండి క్రాంతి వెస్లీ, తదితరులు పాల్గొన్నారు.

### 42 శాతం రిజర్వేషన్ జివో చెల్లదు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : కోర్టులో చెల్లవని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి గందరగోళానికి గురి చేస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ఆయన ప్రశ్నించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్‌లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని అన్నారు.ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారని, కోర్టుకు వెళితే అభ్యంతరం ఏమిటని ప్రశ్నిస్తున్నానని ఈటల అన్నారు. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చు పెట్టవద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోందని అన్నారు. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా రిజర్వేషన్ ప్రకటించారని విమర్శించారు. తమ పార్టీ తరపున శాసనసభలో, మండలిలో పూర్తిగా మద్దతు ఇచ్చామని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని అనవద్దని సూచించారు.

### డిజిపిగా జితేందర్ పదవీ విరమణ..

## కొత్త డిజిపి శివధర్‌రెడ్డి



హైదరాబాద్ సెప్టెంబర్ 30 : డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తన అనుభవంతో అద్భుతంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నానని అన్నారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమీలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, రాష్ట్ర పోలీసులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని కొనియాడారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేకమంది ప్రాణాలను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటిస్థానంలో ఉందని, నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందని, సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేదించామని స్పష్టం చేశారు. మరణించిన తల్లిని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు.

### మాట ఇస్తే నిలుపుకోవడం

## కాంగ్రెస్‌కే సాధ్యం

తెలిపారు. బాకీ కార్డు అంటూ కేటీఆర్ చేస్తున్న ప్రచారం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని, వారి హయాంలో చేసిన అప్పులకు తాము మిత్తిలు కడుతున్నామని పేర్కొన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ ఎస్ నాయకులు బకాయి అనే పదం ఎత్తే అర్హత లేదన్నారు. నిరుద్యోగుల కలలు సాకారం, సబ్సిడీ తో గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పెంచడం, రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్, రేషన్ కార్డు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, వంటి సంక్షేమ కార్యక్రమాలు పజలకు అందించడం బాకీ పడ్డట్టా అని అయన ప్రశ్నించారు. కాళేశ్వరం, ఈ కార్ రేస్, స్కాంలో దొరకడంతో బీఆర్ఎస్ నాయకులకు దిక్కుతోచక బకాయి కార్డు పేరుతొ మోసపూరిత ప్రచారం చేస్తున్నారని అయన ఆరోపించారు. ఎరువుల పేరిట కేంద్రంలోని బీజేపీ మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజల మనస్సులో కాంగ్రెస్ ఉందని, స్థానిక ఎన్నికల్లో 80%శాతంకు పైగా సీట్లు గెలుచుకుంటామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే దీమాను అయన వ్యక్తం చేశారు. హైడ్రా పై అపోహలు వద్దని పేర్కొన్న అయన హైడ్రాను అభినందించారు.

## తెలుగు సినిమాకు షాక్ ఇచ్చిన ట్రంప్

మిరాయ్ 26 కోట్లు, లిటిల్ హర్ట్స్ కూడా మంచి వసూళ్లే సాధించింది. ఇప్పుడు ట్రంప్ నిర్ణయం వల్ల ఇవి కూడా ఆగిపోతే, చిన్న నిర్మాతలు సినిమాలు తీయాలనే ఆసక్తి కోల్పోతారు. ట్రంప్ పాలసీ ప్రకారం, అమెరికాలో షూటింగ్ చేసిన సినిమాలకు టారిఫ్‌లు వర్తించవు. అంటే ట్యాక్స్ లేదు. కానీ మేజర్‌గా తెలుగు సినిమాలు ఇండియాలోనే షూట్ అవుతాయి. కేవలం పాటలు లేదా కొన్ని సీన్ల కోసమే అమెరికా వెళ్తారు. అందుకే ఇది చాలా కొద్ది సినిమాలకే ప్రయోజనం కలిగిస్తుంది. అసలు ట్రంప్ లక్ష్యం ఏమిటంటే  హాలీవుడ్ సినిమాలు మళ్లీ అమెరికాలోనే షూటింగ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. విదేశాల్లో షూటింగ్ చేస్తూ లాభాలు అమెరికా నుండి పొందటం ఆయనకు నచ్చడం లేదు అని విశ్లేషకులు అంటున్నారు. ఈ పరిస్థితి ఇలా ఉంటే, తెలుగు సినిమాలు ప్రతి సంవత్సరం వెయ్యి కోట్లకు పైగా నష్టపోవాల్సి వస్తుంది. ట్రంప్ ఈ టారిఫ్ ఎప్పటినుంచి అమలు చేస్తారో, ఎలా చేస్తారో ఇంకా క్లారిటీ లేదు. కానీ ఇది నిజంగా అమలవుతే, ఇండియన్ సినిమా ఇండస్ట్రీకి ఇది భారీ షాక్ అవుతుంది.

## ఎన్నికలు జరిగేనా..

ఇచ్చింది కోర్టు. అలాగే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఈసీని హైకోర్టు అడగగా ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని ఈసీ చెప్పింది. ఒకవేళ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా విచారిస్తామని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఈ క్రమంలో అక్టోబర్ 8న హైకోర్టు ఇచ్చే ఆదేశాల మీదే లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ ఆధారపడి ఉంటుంది.మహారాష్ట్ర ఎపిసోడ్‌ను గుర్తు చేస్తున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్స్. మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం..స్థానిక ఎన్నికల్లో 50శాతం లిమిట్‌ను దాటి..రిజర్వేషన్లు పెంచి..ఎన్నికలు వెళ్లింది. ఎన్నికలు అయిపోయాయి. స్థానిక ఎన్నికల కూడా ఫలితాలు వచ్చాయి. ఆ తర్వాత ఆరు నెలలకు కోర్టు విచారణ చేపట్టి..ఎన్నికల్లో గెలిచిన వారి సభ్యత్వాలను కూడా రద్దు చేసింది. మళ్లీ రిజర్వేషన్ల కోటా 50శాతానికి లోబడి..ఎన్నికలు పెట్టాలని ఆదేశించింది.న్యాయస్థానం ఆర్డర్స్ ప్రకారం మహారాష్ట్రలో మళ్లీ స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 50శాతం రిజర్వేషన్ దాటొద్దన్న నిబంధనను అతిక్రమించడానికి వీల్లేదు. ఈ క్రమంలో తెలంగాణలో కూడా స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా ఇప్పట్లో సాధ్యం కాదన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే షెడ్యూల్ రిలీజ్ చేసింది కాబట్టి..ఎన్నికలు ఆపొద్దు అనుకుంటే చట్టప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ కాకుండానే ఎలక్షన్స్ జరుగొచ్చు. ఒకవేళ బీసీ కోటా అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలంటే మాత్రం..లోకల్ బాడీ పోల్స్ మరోసారి వాయిదా పడటం ఖాయమని అంటున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్స్.మరోవైపు ఇప్పటికే గ్రామాల్లో స్థానిక అలజడి స్టార్ట్ అయింది. పోటీ చేసే అభ్యర్థులు ఆల్రెడీ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో దసరా పండుగ కూడా వస్తుంది. దీంతో ఎన్నికల బరిలో నిలవాలనుకునే ఆశావహులు కూడా కోర్టు టెన్షన్ పెడుతోంది. ఎన్నికలు జరుగుతాయో..వాయిదా పడుతాయో తెల్వదు.ఎన్నికలు జరగవని ఖర్చు పెట్టుకుండా ఉంటే వెనకబడిపోయే పరిస్థితి. ఒకవేళ ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు దసరా సందర్భంగా యాటలు, లిక్కర్ బాటిల్స్ ఇస్తే ఖర్చు తడిసిమోపెడు అవడం ఖాయం. తీరా అంత ఖర్చు పెట్టి హంగామా చేశాక ఎన్నికలు వాయిదా పడితే పరిస్థితి ఏంటని లోకల్ లీడర్లు కూడా ఆందోళనలో ఉన్నారట. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందో..? స్థానిక పోరు ఉన్నట్లా.? లేనట్లా.? అనేది వారం రోజులు వెయిట్ చేయాల్సిందే.

## ఐఏఎస్‌లపై మంత్రుల గుర్రు

సంబంధిత సెక్రటరీకి మంత్రి ఫోన్ చేశారు. సెక్రటరీ గారు..వెంటనే ఆ ఫైల్స్ క్లియర్ చేసి పంపండి ప్లీజ్ అని గౌరవంగానే కోరారట ఆ మంత్రి గారు. కానీ సెక్రటరీ మాత్రం మంత్రి అనే కనీస మర్యాద కూడా ఇవ్వకుండా ఎడపెడా వాగేశారట. ఏంటీ..మీరు ఎప్పుడు పడితే అప్పుడే ఫోన్ చేస్తారా? ఇలా పదే పదే ఫోన్ చేస్తే ఎలా? నేను పని చేసుకోవద్దా? ఎప్పుడు ఏ ఫైల్ క్లియర్ చేయాలో మాకు తెలుసు అంటూ నోరుపారేసుకున్నారట సదరు అధికారి.కానీ మంత్రి మాత్రం తన సహజ ధోరణిలో సరే సార్. కాస్త త్వరగా క్లియర్ చేయండి అంటూ రిక్వెస్ట్ చేసి ఫోన్ పెట్టేశారట. అయితే ఈ ఫోన్ సంభాషణ సమయంలో ఆ మంత్రి ఫోన్ స్పీకర్ ఆన్ చేసి ఉండటం ఫలితంగా తన అనుచరుల దగ్గర ఆయన ఇబ్బంది పడాల్సి వచ్చిందని చర్చ జరుగుతోంది. పలువురు ఐఏఎస్‌లు ఇలానే దురుసుగా వ్యవహరిస్తూ..మంత్రులకు ఇబ్బందికరంగా మారుతున్నారట.ఇక ఇంకో సీనియర్ మంత్రి సూచించినా, ఆదేశించినా ఆయన శాఖలో పనిచేసే సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా ఫైళ్లనూ.. పనులనూ పెడ చెవిన పెడుతున్నారట. ఆ మంత్రి ఇచ్చిన మౌఖిక ఆదేశాలను అసలే పట్టించుకోవడం లేదట. చివరకు తన దగ్గరకు వచ్చే ఫైల్స్‌ను పరిశీలించాలని ఎండార్స్ చేసి పంపినా పక్కన పడేస్తున్నారట సదరు అధికారి. అంతేకాదు మంత్రి చెప్పిన ఫైల్‌కు వీలైనన్ని కొర్రీలు పెడుతూ అటూ ఇటూ తిప్పుతున్నారన్న చర్చ సాగుతోంది.గతంలో అనేక ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసినా..ఇలాంటి అధికారిని మాత్రం చూడలేదని గొణుక్కుంటున్నారట సదరు అమాత్యులు. ఇక ఓ మహిళా మంత్రికి కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయట. ఆ మంత్రి ఇచ్చిన ఆదేశాలను మహిళా సాధికారత కోసం పనిచేసే ఓ ఐఏఎస్ అధికారిణి ఏ మాత్రం పట్టించుకోవడం లేదట. దీంతో సదరు మహిళా మంత్రి ఆ ఐఏఎస్ అధికారిణికి పనులు చెప్పాలంటేనే ఆలోచిస్తున్నారట. ఇలా ముగ్గురు మంత్రులే కాదు..పలువురు మినిస్టర్లు కూడా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారట. తమ శాఖల ఉన్నతాధికారుల తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.

# పాటి గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పఠాన్ చేరు నియోజకవర్గం, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాటి గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎస్ శ్రీనివాస్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి, అనంతరం ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఒక పూల పండుగ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దీనిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం నిర్వహిస్తోంది.

**పూల ఆరాధన:** ఈ పండుగలో వివిధ రకాలైన స్థానిక పూలతో (ముఖ్యంగా గునుగు, తంగేడు పువ్వులు) గోపురం ఆకారంలో బతుకమ్మను పేరుస్తారు. పాటి గ్రామంలో మహిళలు అందరు డప్పు వాయిద్యాలతో బయలుదేరి బతుకమ్మ కుంటకు చేరుకొని గ్రామ పెద్దలు నిర్వహించిన డీజే ఆటపాటలతో మహిళలందరూ గౌరమ్మ సద్దుల బతుకమ్మల పాటల తో నృత్యాలు చేస్తూ ఒకరికి ఒకరు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, చూడముచ్చటగా ముస్తాబు చేసిన సద్దుల బతుకమ్మలను ఎంపిక చేసి మొదటి బహుమతి5000 రూపాయలు, రెండవ బహుమతి 3000రూపాయలు,మూడవ బహుమతి 1500 రూపాయలు గా మహిళలకు గ్రామ పెద్దలు బహుమతులను అందజేయడం జరిగింది అని అన్నారు, పాటి గ్రామంలో ప్రతి పండుగను రాజకీయలకు ఆతీతంగా అందరము కలిసి జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాస్ యాదవ్, సలహాదారుడు టి నరప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ రాముల యాదవ్, తాజా మాజీ సర్పంచ్ లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ రాముల యాదవ్, మాజీ ఎంపీటీసీలు సునీత గోపాల్ యాదవ్, మహేశ్వరి శ్రీనివాస్ యాదవ్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, పాటి కురుమ సంఘం అధ్యక్షుడు డి శ్రీనివాస్ యాదవ్, కిసాన్ యువజన సంఘం అధ్యక్షుడు సామ భాస్కర్ యాదవ్, గురుస్వామి శ్రీనివాస్ గౌడ్,కృష్ణ యాదవ్, మరియు గ్రామ పెద్దలు మరియు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువత, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు



## దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర యువ నాయుకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఆయన 128, డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, బహదూర్పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు.ప్రతి మండపంలో స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా, బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో దర్శనాలు చేశారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి ఇచ్చే పండుగ. అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ సందర్శనలో కావాలి గణేష్ బీ నరసింహ రెడ్డి ప్రేమ్



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన ఎచ్ఎంటి ఎచ్ బి ఎస్ డైరెక్టర్స్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద ఎచ్ఎంటి హౌసింగ్ బిల్డింగ్ డైరెక్టర్స్ గా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎచ్ఎంటి యూనియన్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కారించి.. పుష్పగుచం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్ బి ఎస్ జనరల్ సెక్రెటరీ పండరి, వైస్ ప్రెసిడెంట్ టి వి సత్యనారాయణ, తులసీదాస్, శ్రీశైలం, కామేశ్వర స్వామి, వెంకన్న, మరియు హెచ్ఎంటి యూనియన్ లీడర్స్ అసోసియేషన్ జిఎస్ శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, కేశవ్, లక్ష్మణ్ జి, శ్రీహరి, శ్రీనివాస్ నాయక్, నరసింహ చారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోగల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవంలో పాల్గొన్న గడ్డం దంపతులు దంపతులు కుటుంబ సభ్యులు ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ ఇస్నాపూర్ మున్సిపాలిటీ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలతో భగవంతుని పూజిస్తారు పూలను పూజించే రోజు బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మ అంటారు తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన పండుగ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల సాంస్కృతిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగ ప్రతి ఇంటికి ఆనందం, ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలమణి, ఎంపీటీసీలు అంజిరెడ్డి శ్రీశైలం మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ,ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు, అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న నల్ల జైశంకర్ గౌడ్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిషన లో గణేష్ హౌసింగ్ కాలనీ టీమ్ స్టెప్అప్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అమ్మవారు దుర్గా అవతారంలో దర్శనమిచ్చి భక్తులకు ఆశీర్వాదం ప్రసాదించారు. ఈ సందర్భంలో ప్రధాన అతిథిగా బీజేపీ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జైశంకర్ గౌడ్ పాల్గొని, భక్తజనులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో సేవా కార్యక్రమాలు, ముఖ్యంగా అన్నదానం అత్యంత పుణ్యకార్యమని, ఇలాంటి సత్కార్యాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. అలాగే జీడిమెట్ల డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు పులి బలరాం, అర్జున్, లక్ష్మణ్, మనిష్, తేజ, హరి, నాయుడు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానికులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని ఆనందభరితులయ్యారు.



## చింతల్ భగత్ సింగ్ నగర్‌లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్30(వాయిస్ టుడే): శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 128 డివిజన్ భగత్ సింగ్ నగర్ దుర్గ మాత సేవ సమితి వారు ఏర్పాటు చేసిన దేవి మండపన్నీ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు దేవి ఆశీస్సులతో ,ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ప్రసాదించాలని ప్రార్థించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి %ూ% దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ..ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం దుర్గ మాత సేవ సమితి వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా ఎం అవిజె జేమ్స్, లక్ష్మ రెడ్డి, సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, భగత్ సింగ్ నగర్ వెల్ఫేర్ అస్సోసియేషన్ అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు, డివిజన్ అధ్యక్షులు పండరి రావు, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ నాగరాజు, వరద రాజు , అశోక్, శివకుమారి, మంజు, ఉమా, యువజన అధ్యక్షులు బాలు, శేఖర్, లక్ష్మణ్, రాజశేఖర్ కమిటీ మరియు బస్తి వాసులు పాల్గొన్నారు.



## సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోగల సాయి తేజ కాలనీలో అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవంలో పాల్గొన్న సునీల్ కుమార్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ ఇస్నాపూర్ మున్సిపాలిటీ సాయితేజ కాలనీలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల సాంస్కృతిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగ ప్రతి ఇంటికి ఆనందం, ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి తేజ కాలనీ అధ్యక్షులు సునీల్ రెడ్డి కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై హత్యయత్నం

**కారులో వచ్చి కత్తులతో.. రాడ్లతో ఎటాక్.**

**పాత కక్షలే కారణం అంటున్న స్థానికులు.**

**నిందితుడు ఎదులాబాద్ కు చెందిన వ్యక్తిగా గుర్తింపు**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 30 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన, సాయి ఐశ్వర్య కాలనీలో మంగళవారం ఉదయం హత్యాయత్నం ఘటన చోటు చేసుకుంది. కాచవాని సింగారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు కిన్నెర లక్ష్మీ జంగయ్యపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు.దాడిలో జంగయ్య తీవ్రంగా గాయపడటంతో మేడిపల్లిలోని శ్రీకర ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. స్థానికుల ప్రకారం, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ఈ అత్యాయత్నం జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రంగంలోకి దిగిన పోలీసులు దాడికి పాల్పడిన వ్యక్తి ఎదులాబాద్ కు చెందిన శ్రీనివాస్‌గా గుర్తించారు.శ్రీనివాస్ ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారు. ఘటనపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## ఆటపటాల నడుమ బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 30 మేడిపల్లి : పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ లోని విహరిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ,సాయి హిల్స్ కాలనీ,క్రాంతి కాలనీ మరియు పలు డివిజన్ లలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, డివిజన్ లోని కాలనీ లలో మహిళలు,యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మ లు పేర్చి సంప్రదాయ బద్ధంగా సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్ష,కార్యదర్శులు,పెద్దలు,మహిళలు,యువతీ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## జాంబాగ్‌లో ఘనంగా దేవి శరన్నవరాత్రి పూజలు

హైదరాబాద్, సెప్టెంబర్ 30: జాంబాగ్, పూసల బస్తిలో శ్రీ మారుతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలతో పాటు హెూమం జరిపారు. కార్యక్రమంలో బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా పండుగ వేడుకలను మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో రోహిత్, రాజు, సంతోష్, లడ్డు, శ్రీకాంత్, సిద్దు వివేక్, కన్నయ్య, లతోపాటు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలను అందజేసిన చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): దసరా పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి,కుత్బుల్లాపూర్ గ్రామంలోని జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద,మన సమాజానికి నిత్యం శుభ్రత సేవలందిస్తున్న జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలను అందజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.




## బాచుపల్లిలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలో కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): నిన్న జరిగిన సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని పలు కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో ముఖ్య అతిధిగా లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి పాల్గొని మహిళలుకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కమిటీ వారు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 1 అక్టోబరు 2025

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో పటాన్చెరులో అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**భారీ సంఖ్యలో హాజరైన మహిళలు**

**సాకి చెరువు కట్టపైన వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు..**

**అలరించిన జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బిత్తిరి సత్తి**

**విజేతలకు నగదు బహుమతులు, పట్టు చీరల పంపిణీ**

**పటాన్చెరు ప్రజలకు ఎల్లప్పటికీ రుణపడి ఉంటాం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు : సద్దుల బతుకమ్మ సంబరాలు పటాన్చెరులో అంబరాన్ని అంటాయి. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో వేలాదిమంది మహిళలు తమ బతుకమ్మలతో హాజరయ్యారు. ప్రముఖ జానపద, సంగీత గాయకుల ఆధ్వర్యంలోని బృంద సభ్యులు ఆలపించిన బతుకమ్మ గీతాలకు అనుగుణంగా మహిళలు బతుకమ్మ ఆడారు. బిత్తిరి సత్తి హాస్యం అందరినీ అలరించింది. సాయంత్రం ఐదు గంటల ప్రారంభమైన సంబరాలు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ..పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో పటాన్చెరు పట్టణ ప్రజల సహకారం, మద్దతు అత్యంత కీలకమన్నారు. పటాన్చెరు ప్రజలకు జీవితాంతం తమ కుటుంబం రుణపడి ఉంటుందని తెలిపారు. గత 14 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి ఆనందంలో పాలుపంచు కుంటున్నామని తెలిపారు. అనంతరం ఉత్తమ బతుకమ్మల కు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపా యలును విజేతలకు అందించారు. 10 మంది మహిళలకు పట్టు చీరలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డిలు కుమార్తె, కోడలు, మనుమరాల్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్ ఆధ్వర్యంలో సిఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్ లు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తార్నాక ఎర్రకుంట పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలనీ హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు

నాచారం (వాయిస్ టుడే): తార్నాక ఎర్రకుంటలో అక్రమ కట్టడాలలను తొలగించి ఎర్రకుంటను కాపాడాలనీ కోరుతూ సోమవారం హైడ్రా కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో తార్నాకకు చెందిన మహమ్మద్ అబ్దుల్ మనన్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఎర్రకుంట సర్వే నెంబర్ 123,125, 126 మారుతీ నగర్, నాగార్జున నగర్ కాలనీలో గత కొంత కాలంగా కొందరు అనధికారిక, అక్రమ కట్టడాలు చేపడుతున్నారనీ ఆ ఫిర్యాదులో తెలియజేశారు. చెరువును మట్టి వ్యర్థాలతో పూడుస్తూ కుంటను కనుమరుగు చేస్తూ పర్యావరణానికి విఘాతం కల్గించేలా కొందరు ప్రయత్నిస్తున్నారనీ అన్నారు. కుంటను పునరుద్దరించి పర్యావరణాన్ని కాపాడాలనీ కోరారు. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు దసరా పండుగ తరువాత రెండు మూడు రోజుల్లో తగు చర్యలు %×% తీసుకుంటామని తెలిపినట్లు మనన్ మంగళవారం పేర్కొన్నారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.



## దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆలయ చైర్మన్ తెలకల మోహన్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ భరత్ నగర్ మాల్ మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ మహంకాళి అమ్మ ఆలయం కమిటీ చైర్మన్ తెలకల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాల్ మైసమ్మ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయుధ పూజ కార్యక్రమంలో మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి

రాజేంద్ర నగర్ 30 సెప్టెంబర్ (వాయిస్ టుడే ): మణికొండ మున్సిపాలిటీలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వాహనాలు మరియు పనిముట్లతో నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు. నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్పుల కుమార్ , నాయకులు శ్రవణ్ కుమార్ , గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు..



## ఇందిరమ్మ క్యాంటీన్‌లో ఐదు రూపాయలకు భోజనం

జూబ్లీహిల్స్ 30 సెప్టెంబర్ (వాయిస్ టుడే): బొరబండ లొని సెట్ -3 లో జిహెచ్ఎంసి మరియు హరే రామ హరే కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ని (రూ.ఎఎ 5 /-) ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసిఉద్దీన్.. కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్, రవి నాయుడు, సుభాని, చేట్టి దేవేందర్, ఖదీర్, మోసీన్, అనంద్, యదన్న, గోగుల్ల వెంకటేష్, సురేందర్ శివప్రసాద్, భరత్, యూసఫ్, మున్న, యూసూఫ్గుడ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి, AMOH శ్రీనివాస్ రావు, DEE భాను, AEE వెంకట్ స్వామి, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## యువసేన యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

నాచారం (వాయిస్ టుడే):తార్నాక చింతల్ యువసేన యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సందీప్ రెడ్డి శివారెడ్డి హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం తో ప్రారంభమైన సమయంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి,శివ రెడ్డి, సీహెచ్ నరేష్,ఎస్ సాయి కుమార్,బాలు, ఎస్ శ్యామ్ కుమార్, వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట బిసి కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల సద్దుల బతుకమ్మపండగ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ మన తెలంగాణ మహిళలు పాటిస్తున్నారు. గౌరమ్మ తల్లి తొమ్మిది రోజులు జరుపుకుంటారు. ఒకటవ రోజు ఎంగిలిపూల బతుకమ్మ రెండవ రోజు అటుకుల బతుకమ్మ మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ నాల్గవ రోజు నానబియ్యం బతుకమ్మ 5వ రోజు అటుకుల బతుకమ్మ ఆరవ రోజు అలిగిన బతుకమ్మ ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గల్లీ మహిళలు ఉయ్యాల పాటలు పాడుకుంటూ పోయిన గౌరమ్మ అని ఎంతో ఆనందంగా జరుపుకున్నారు.



## కెసిఆర్ బాకీ కార్డ్స్ ప్రజలకి తెల్పాలి

### మంత్రి వివేక్ వెంకటస్వామి

జూబ్లీహిల్స్ 30 సెప్టెంబర్ (వాయిస్ టుడే): బొరబండ లొని ఎన్ ర్ ర్ పురం సైట్ - 1 లో గల షాహిద్ తుర్రేభాజ్ ఖాన్ కమ్యూనిటీ హాల్లో దసర పండుగా రొజున పెద్ద ఎత్తున నిర్వహించబోయే రావణ దహన కార్యక్రమానికి సంబధించిన ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో సమావేశాన్ని నిర్వహించిన మాజీ డిప్యూటీ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గనులు మరియు కార్మిక ఉపాధి కల్పన శాఖ, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక వెంకట స్వామీ హాజరై అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.అనంతరం బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు , బంద్రు శోభారాణి చైర్పర్సన్ మహిళా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, మాల్ రెడ్డి బాల్ రెడ్డి, చైర్మన్, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషణ్ మరియు మొహమ్మద్ ముస్తఫా కాంగ్రెస్ పార్టి సినియర్ నాయకులు మరియు ఇతర చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం అమ్మవారు దర్శించుకుని శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ పూజలు



జూబ్లీహిల్స్, 30 సెప్టెంబర్ (వాయిస్ టుడే )యూసుఫ్ గూడ డివిజన్‌లోనీ ఎల్ ఎన్ నగర్ కాలనీలో శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం అమ్మవారు, బాల ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ మరియు వారి కుమార్తె మాగంటి అక్షర .. అనంతరం స్థానిక నాయకులు మాగంటి సునీత గోపినాథ్ మరియు వారి కుమార్తె లిమాగంటి అక్షరకి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ డివిజన్ ఆనంద్ నగర్ కాలనిలొ సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

జూబ్లీహిల్స్ 30 సెప్టెంబర్( వాయిస్ టుడే): ఎర్రగడ్డ డివిజన్ ఆనంద్ నగర్ కాలనీ లొ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ ముఖ్య అతిథిగా చైర్మన్ గుత్త అమీత రెడ్డి , కాంగ్రెస్ నాయకులు గంట మల్లేష్ , ఆకాష్, మహేష్ యాదవ్, మరియు డివిజన్ నాయకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు



## దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వేడుకలు



### కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు సెవెన్ హిల్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం జరిగిన చండీ హోమం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు చేసిన హైదర్ నగర్ డివిజన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యనారాయణ, ఆలయ పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ, చంద్రావతి,జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు



కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరిపోయాయని, ప్రధాన ప్రతిపక్షానికి చెందిన వారిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు వేధింపులకు గురి చేయడంతో బానోత్ రవి ఆత్మహత్యకు యత్నించడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతి, జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు.ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రధాన పక్షానికి చెందిన నాయకులను రాజకీయంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు.ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే,వార్తలు రాసే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడం రాష్ట్రమంతటా కూడా నిత్యకృత్యంగా మారిందని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకుల దురాగతాలను వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని బీఆర్ఎస్ శ్రేణుల నుంచి వత్తిళ్లు ఉన్నా కూడా శాంతియుత పరిస్థితులకు భంగం కలుగొద్దనే ఉద్దేశంతో ఆగిపోయామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ నాయకుడు రవిని వేధిస్తున్న వారిపై పోలీసులు ఇప్పటి దాక కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు.అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసులను ప్రయోగించి బీఆర్ఎస్ వారిపై ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ విజయఢంకా మోగించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.సమావేశం అనంతరం రవిచంద్ర,మధు, వెంకటవీరయ్య, ఉపేందర్ రెడ్డి, చంద్రావతి,కమల్ రాజ్,ఉప్పల వెంకట రమణ,ఖమర్,బెల్లం వేణు తదితర నాయకులు నగర పోలీసు కమిషనర్ సునీల్ దత్ ను కలిసి రవిని వేధింపులకు గురి చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి,చట్ట ప్రకారం శిక్షించాలంటూ వినతిపత్రం అందజేశారు.



## హైదర్ నగర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### హైదర్ నగర్‌లో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు

కూకట్ పల్లి: సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): హైదర్ నగర్ డివిజన్ లోన హైదర్ నగర్ గ్రామంలోని కూడలిలో వేడుకలు సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఆడి పాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవరం కృష్ణారావు వేడుకలను ప్రారంభించారు అనంతరం విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అన్నారు. బతుకమ్మ వేడుకలు కులాలకు మతాలకు అతీతంగా జరుపుకోవడం మంచి పరిణామం అని ఆయన కొనియాడారు.ఈ వేడుకలను ఏర్పాటు సిందం శ్రీకాంత్ ను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ్ రావు, ఖదీర్, రాము విష్ణు నరేందర్ రెడ్డి ,సదా రమేష్, మహ్మద్ రషీద్, నాకా శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు.



## తెలంగాణ సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

హైద్రాబాద్ (వాయిస్ టుడే):సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరానంటాయి భువనగిరి సంజీవ్ నగర్ కాలనీలో తీరక్క పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి ఒకచోట పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో వస్తివా రావమ్మ ఉయ్యాలో బతుకమ్మ ఉయ్యాలో అంటూ చప్పట్లు కొడుతూ తెలంగాణ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు సంజీవ్ నగర్ కాలనీ మహిళలంతా కలిసి రంగురంగుల పట్టుచీరలతో ముస్తాబై ఇంటి వద్ద నుండి బతుకమ్మను తీసుకువచ్చి కాలనీ మధ్యలో బతుకమ్మ పెట్టి బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, వంగ ప్రవల్లిక, లక్ష్మీ, శృతి, వసంత సూచిత్ర, శిరీష, లహరి, ఉప్పలమ్మ, సుగుణ, తదితర మహిళలు పాల్గొన్నారు.

## యువసేన యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు హాజరైన గణేష్ ముదిరాజ్



నాచారం (వాయిస్ టుడే): తార్నాక డివిజన్లోని చింతల్ బస్తీలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు జరిగాయి ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గణేష్ ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు వారిని అమ్మవారి కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సి ల్ మెంబర్ గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ విజయదుర్గా దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



నాచారం (వాయిస్ టుడే):బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శరన్న నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్నారు. మహా నిత్య అన్నదాన కార్యక్రమం గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ప్రతి దినం వందలాదిమంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు ప్రతిరోజు దుర్గామాత కి కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి సమయం అమ్మవారి మహా జాదరణ కార్యక్రమం నిర్వహించారు భక్తి పాటలతో పార్వసించారు జాగరణ కార్యక్రమంలో భక్తులు హాజరై భక్తి పాటలు వింటూ పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గా దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పైన సిమెంట్ బస్తాలు.. కింద గంజాయి బ్యాగులు

### రూ.6 కోట్ల విలువైన సరకు స్వాధీనం

హైదరాబాద్: రాచకొండ పోలీసులు భారీ గంజాయి రాకెట్‌ను బయటపెట్టారు. ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తున్న రూ.6.25 కోట్ల విలువైన 1,210 కిలోల గంజాయిని అబ్దుల్లాపూర్‌మెట్ పరిధి కొత్తగూడెం క్రాస్ రోడ్డు దగ్గర స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎల్బీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం కేసు వివరాలు వెల్లడించారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జిల్లా ఉస్మాన్ తహసీల్‌కు చెందిన విక్రమ్ విష్ణోయ్ అలియాస్ వికాస్(22) డ్రైవర్. స్థానికులైన దేవీలాల్ అలియాస్ కాటూ, అయుబ్‌ఖాన్, రామ్‌లాల్ అతనికి పరిచయమయ్యారు. ఈ ముగ్గురూ కొన్నాళ్లుగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారు. విక్రమ్‌కు డబ్బు ఆశచూపి.. డ్రైవర్‌గా పనిలో పెట్టుకున్నారు. తాము చెప్పిన సరకును ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా నుంచి రాజస్థాన్‌కు తీసుకొచ్చినందుకు రూ.5 లక్షలు కమీషన్ ఇస్తామని చెప్పారు. అంగీకరించిన విక్రమ్ రామ్‌లాల్‌కు చెందిన ట్రక్కు తీసుకున్నాడు. హైదరాబాద్ మీదుగా ఖమ్మం వెళ్లి సిమెంటు బస్తాలు కొని ట్రక్కులో నింపి మల్కన్‌గిరి జిల్లాకు వెళ్లాడు.



## పుప్పాల మణిరాగ్ జన్మదినోత్సవం సందర్భంగా పలు ఆలయాల్లో వేడుకలు జరుగుతుని భక్తులకు అన్న ప్రసాదానికై విరాళం

హైదరాబాద్, సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): మహా పుణ్య క్షేత్రాలైన అహోబిలం శ్రీ లక్ష్మీనరశిమ స్వామి, బుగ్గర్‌స్మేశ్వర స్వామి, మహానంది క్షేత్రంలో సెప్టెంబరు 28న పాతబస్తీ చేత్రినాక వాస్తవ్యులు సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్‌కుమార్ తన కుమారుడు పుప్పాల మణిరాగ్ జన్మదినోత్సవం సందర్భంగా అహోబిలం శ్రీ లక్ష్మీనరశిమ స్వామి, బుగ్గర్‌స్మేశ్వర స్వామి, మహానంది క్షేత్రంలో అన్నప్రసాదం (ఒక్కో ఆలయానికి 51,000) రూ. 1,53,000 విరాళంగా అందజేశారు. ,పుప్పాల అశ్విన్ కుమార్, పుప్పాల ఆదర్శ్ కుమార్, పుప్పాల శ్రీరాగ్, బంటి తదితరులు పుణ్య క్షేత్రాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు.

## భరత్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్లోళ్ల నాగిరెడ్డి ఘన విజయం



కూకట్‌పల్లి సెప్టెంబర్ 30(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని వారికి నాయకులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సూచించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పట్టోల్ల నాగిరెడ్డి ప్యానల్ సభ్యులు మర్యాద పూర్వకంగా మంగళవారం బండి రమేష్ ను వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రమేష్ నాగిరెడ్డి వారి ప్యానల్ సభ్యులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారం కోసం నాగిరెడ్డికి ఎలాంటి సహాయ సహకారం కావాలన్నా అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీని గేటెడ్ కమ్యూనిటీ లాగే అభివృద్ధి చేయాలన్నారు. సంక్షేమ సంఘం ఎన్నిను టిఆర్ఎస్ పార్టీ నాయకులు దీన్ని రాజకీయ పార్టీల మధ్య జరిగిన ఎన్నికలలా మార్చారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా నాగిరెడ్డి తనదైన కృషితో వారి పానల్ సభ్యుల కృషి తో విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఇటీవల జరిగిన ప్రభాకర్ రెడ్డి నగర్ బాలాజీ నగర్ ఇందిరా గాంధీపురం ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా 19 సంవత్సరాలుగా తను సేవలందిస్తున్నానన్నారు పట్లోళ్ల నాగిరెడ్డి 9 మంది సభ్యులతో కూడిన ప్యానల్ తో టైగర్ గుర్తుపై ఎన్నికలలో పోటీ చేశారు. ఇది స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికలే అయినప్పటికీ రాజకీయాలు ప్రవేశించాయన్నారు సేవా భావంతో నే ముందుకెళ్తామని ప్రజా సమస్యలను అందరి సహకారంతో పరిష్కరిస్తామన్నారు.

## గణేష్ నగర్‌లో ఘనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 30(వాయిస్ టుడే) అమీర్ పేట్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ లోని బతుకమ్మ సంబరాలు సందర్భంగా గణపతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలలో భాగంగా మహిళలు బతుకమ్మ ఆటపాటలతో ఆహువులను ఆకట్టుకున్నారు. ఈ బతుకమ్మ పోటీలలో బాణాల స్వప్న రాజశేఖర్ ఏర్పాటు చేసిన నెమలి వాహన బతుకమ్మ మొదటి బహుమతిని అందుకున్నారు. ఈ నెమలి వాహన బతుకమ్మ పలువురిని ఆకర్శించింది. ఈ కార్యక్రమం లో పలువురు మహిళలు పాల్గొన్నారు.



## మూసాపేటలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్ పాల్గొని ప్రతేక పూజలు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ లోనీ కేపీఎం గ్రౌండ్ వద్ద యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చున్ను పాషా, తూము మనోజ్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో రావణవధకు ఏర్పాట్లు పూర్తి

**దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామరకొండ కరుణాకర్**



ఖిలా వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 30 : విజయదశమి పండుగ అక్టోబర్ 2 న గురువారం సాయంత్రం రంగశాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో రావణవద కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ తెలిపారు. మంగళవారం మహంకాళి గుడి ఆవరణలో రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధానకార్యదర్శి దామెరకొండ కరుణాకర్ లు ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించినారు.

ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 36 ఫీట్ల ఎత్తైన రావణ ప్రతిమను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ రకాల బాణసంచాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ రావనవధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు, విశిష్టఅతిథిగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి ప్రభాకర్, గౌరవ అతిథులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, ప్రత్యేక అతిథులుగా 10వ అడిషనల్ సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డాక్టర్ కంచ ప్రసాద్, సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్రావు లు విచ్చేస్తున్నారని అయన అన్నారు.

ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ రోజున సాయంత్రం 6 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జమ్మిపూజ నిర్వహించి మహంకాళి ప్రాంగణానికి చేరుకుంటామని అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు. కావున రంగసాయిపేట శంభునిపేట ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలందరూ అధిక సంఖ్యలో ఈ రావణ వధ కార్యక్రమానికి విచ్చేసి తిలకించి కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, మండల లక్ష్మయ్య, మదుపోజు రామ్మూర్తి, బివి రామకృష్ణ ప్రసాద్, వలుపదాసు రాజశేఖర్, శంకేశి వెంకటేశ్వర్లు, కంచ రమేష్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, బక్కి వంశీ, పస్తం బిక్షపతి, చిమ్మని చంద్రమౌళి, పాకాల రాజేందర్, పూసల కిరణ్, కన్నెబోయిన కుమార్, ఏలుగు అశోక్, అవునూరి కుమార్, అల్లం వీరస్వామి, ఇట్టబోయిన ప్రదీప్, విజయగిరి మాల్యాద్రి, కర్నే రవీందర్, అంబటి రమేష్, మహంకాళి దేవాలయ ప్రతినిధులు పాకాల చక్రపాణి, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 30 : వరంగల్ తూర్పు సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మాజీ ఏ మ్మెల్యే నన్నపునేని నరేందర్ కరిమాబాద్ లోని రంగాలీలా మైదానంలోనూ అలాగే తూర్పు కోట,పడమరకోట,మధ్య కోట లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడి, మహిళల సాంప్రదాయ పాత్రను ప్రతిబింబిస్తూ పండుగ వైభవాన్ని మరింతగా పెంచారు. పూల పరిమళాలు, సాంప్రదాయ గీతాలు, ఆటపాటలతో ఆలయ ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకనీ, ఇంటికి శాంతి, సమాజానికి ఐక్యత, దేశానికి సంస్కృతిని నిలబెట్టేది మహిళలే. మహిళలు ఉన్నచోట ఆనందం, శాంతి, సంపదలు నెలకొంటాయని మహిళల పాత్రను గౌరవించే పండుగ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక మహెూత్సవం మాత్రమే కాదు, సమాజానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో సౌభాగ్యం, సిరిసంపదలు నిండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఆడపడుచులు, బి ఆర్ఎస్ పార్టీ అభిమానులు నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ బతుకమ్మ బహుమతులు గెలుచు కున్న మహిళల కు బహుమతులు

**వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు-కొండ యాకన్నగౌడ్,**

తొర్రూర్ వాయిస్ టూడే -సెప్టెంబర్ 30: తొర్రూర్ మండల పరిధి లోని వెంకటాపురం గ్రామము లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీక గా సద్దుల బతుకమ్మ పండుగ ను పురస్కరించు కొని ఉత్తమ బతుకమ్మ బహుమతులు గెలుచు కున్న మహిళల కు కేతిరెడ్డి ఉప్పల్ రెడ్డి గారి కుమారులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి దాత లు అందిస్తున్న సహకారం తో ఉప్పల్ రెడ్డి గారి చేతుల మీదు గా,సేవా ట్రస్ట్ వ్యవ స్థాపకులు కొండ యాకన్నగౌడ్ ఆధ్వర్యం లో బొలగాని సోమలక్ష్మి, మొగుళ్ల కవిత,వెలిశాల రజిని,వట్నాల ఉదయశ్రీ నాలుగురు మహిళ లకు నగదు బహుమతుల ను అంద జేశారు.ఈ సందర్భం గా కొండ యాకన్నగౌడ్ మాట్లాడుతూ.,ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామము లో సేవా ట్రస్ట్ ద్వారా బతుకమ్మ పోటీ లు నిర్వ హించడం జరుగు తుందని మహిళ లు,యువతులు,చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ,పాడుతూ బతుకమ్మల చుట్టూ చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యం చేస్తూ సంబరాలు జరుపు కోవడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారు.సేవా ట్రస్ట్ కు దాత లు అందిస్తున్న సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొన సాగాలని కోరు కుంటూ గ్రామ ప్రజల తరఫున ట్రస్ట్ తరఫున ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో-తునికి.బొందయ్య,బొలగాని సురేందర్, శీలం.చంద్రయ్య, శీలం.ఉమేష్, వంగ.సమ్మయ్య, కల్లేపల్లి శ్రీనివాస్, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## అమెరికాలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**- తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆస్టిన్ ఆధ్వర్యంలో వేడుకలు**



వేములవాడ, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే) : తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అమెరికా లోని ఆస్టిన్ లో హిందూ టెంపుల్ కమ్యూనిటీ పార్క్ లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా అత్యంత కోలాహలంగా కన్నుల పండుగగా బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ సాంప్రదాయ పాటలతో మహిళలు, చిన్నారులు, యువతులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఆటపాటలతో డిజె సప్పులతో బ్యాండ్ బాజాలతో ఎంతో హుషారుగా బతకమ్మ పండగ వేడుకలు అంబరాన్నంటాయి. భారతదేశం నుండి వచ్చిన స్థానికుల తల్లిదండ్రులు, బంధువులు కూడా ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ సంబరాల్లో ఆస్టిన్ స్థానికులతో పాటు ఎంతో మంది అతిథులు ఎన్నారైలు నివసిస్తున్న తెలుగు వారందరికీ స్థానికులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తు బతుకమ్మ వైభవాన్ని చాటిచెప్పుతూ తెలంగాణ కల్చరల్ సొసైటీ చరిత్రలో నిలిచిపోవడం జరిగిందని సొసైటీ సభ్యులు అన్నారు. ఇతర సంస్థలు కూడా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.



## DSPగా సంఘాల జేశ్వంత్ రాజ్

**మొదటి ప్రయత్నంలోనే DSPగా ఎన్నిక**

హనుమకొండ, వాయిస్ టుడే: పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు హనుమకొండ చెందిన సంఘాల జేశ్వంత్ రాజ్. భీమారంకు చెందిన సంఘాల రవి ప్రసన్నల కుమారుడు సంఘాల జేశ్వంత్ రాజ్కు చిన్నాటి నుండే ఎలాగైన పోలీస్ ఆఫీసర్ కావాలన్న కోరిక ఉండేది. హైదరాబాద్లో బీ.టెక్ అయిపోయిన వెంటనే గ్రూప్ ఎగ్జామ్స్కు ప్రిపేర్ అయ్యాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, చదువుపట్ల ఉన్న పట్టుదలతో 24సంవత్సాల వయస్సులోనే ఇటీవల జరిగిన గ్రూప్1 పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే DSPగా ఎన్నికై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రంఅందుకున్నాడు. గ్రూపు 1 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మల్టీ జోన్ 1లో 139 ర్యాంక్ సాధించినాడు. జేశ్వంత్ రాజ్ %ఇుూ% గా ఎన్నికవడంతో తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు, భీమారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రేస్ నాయకులు..**

DSPగా ఎన్నికైన సంగాల జేశ్వంత్ రాజ్ ను బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, సీనియర్ నాయకులు సంగాల ప్రణీత్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో జేశ్వంత్ రాజ్ మరిన్ని ఉన్నత శిఖరాలు అవరోధించాలని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.




## మతసామరస్యాన్ని చాటుకున్న ముస్లిం మహిళ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 30: నిర్మల్ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ముస్లిం మహిళ అమ్మవారికి పూజలు చేసి మత సామరస్యాన్ని చాటుకున్నారు సారంగాపూర్ మండల్ జామ్ గ్రామానికి చెందిన సబీనా తన కూతురుతో కలిసి నిర్మల్ లోని నందిగుండం దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారికి పండ్లతో తూలభారం చేసి భవానీ దీక్ష దారులకు పండ్లు అందజేశారు.



## నిస్పక్షపాతంగా ఎన్నికలు విధులు నిర్వర్తించాలి

**- జిల్లా కలెక్టర్ హరిత**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు.

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసీసీ పై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ హరిత హాజరై మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్షం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై వివరించారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు. సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షర్ఫుద్దీన్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**





ఖిలా వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 30 : వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శివనగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరై ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టె విధంగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని, తొమ్మిదో రోజు సాగే సద్దుల బతుకమ్మ ఆడటానికి ఊరువాడా కదలి, ఇది మహిళల శక్తిని, వారికి సమాజంలో ముఖ్యమైన పాత్ర అని అన్నారు.



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 30 : ఆస్ట్రేలియా పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొని స్వదేశానికి విచ్చేసిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం ను మంగళవారం మర్యాదపూర్వకంగా తడగొండ కాంగ్రెస్ నాయకులు కలవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎండి హుస్సేన్ ,ఆటో యూనియన్ అధ్యక్షులు కొండ శంకర్, కాడే భాస్కర్, వెంకటరమణ, రాజేష్, రఫీ, చంద్రరెడ్డి, చేపూరి లక్ష్మణ్, శంకర్, భూమేష్, ఎర్ర రవి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా నూతన కమిటీ నియామకం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 30 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా నూతన కమిటీ నియమకం తెలంగాణ న్యాయవాది ప్రియాంక కాకర్ గారి మరియు తెలంగాణ కన్వీనర్ డా. దిడ్డి సుధాకర్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ నూతన కమిటీ ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నియామకాలు ఆరి ఫైమత్ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చిలకరి చిన్నన్న జిల్లా కార్యనిర్వాక కార్యదర్శిగా నూతన నాయకులు పార్టీ సందేశం నూతనంగా నియమతులైన ఎరువులు నాయకులు పార్టీ సిద్ధాంతలైన నిజాయితీ ప్రార్ధశకత మరియు ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండాలని జిల్లాలోని పార్టీ కార్యక్రమాలకు స్థానిక ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత దూతం చేస్తానని ఆమ్మి పార్టీ విశ్వాసం వ్యక్తం చేసింది ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేసీవాల్ గారి నిమిత్తంలో ఢిల్లీ విద్య వైద్యం ఉచిత విద్యుత్ మరియు నీటి సరఫరా వంటి రంగంలో తీసుకొచ్చిన విప్లమాత్మక మార్పులు సుపరిపాలన విధానాలను తెలంగాణ ప్రజల ముందుకు తీసుకురావాలని జిల్లా కమిటీ కృషి చేస్తుంది కేజీ వాల్ రూపొందించిన ఢిల్లీ మోడల్ నిర్మల్ జిల్లాలో కూడా అమలు చేసే విధంగా పనిచేయాలని పార్టీ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు వినోద్ బీ సీను సాదిక్ వసంత్రావు హుజూర్ హలీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 30: నిర్మల్ పట్టణ వాహనదారులు రోడ్డుపై నిబంధనలు పూర్తిగా పాటిస్తే ప్రమాదలను నివారించవచ్చని నిర్మల్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు మంగళవారం నిర్మల్ పట్టణంలోని రూలర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా పాఠశాల విద్యార్థులచే ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు నిబంధనలు తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వాహదారులకు ఈ విషయాన్ని గమనించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ విజయేంద బోయి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 : (పాలమూరు టౌన్) స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ క్యాంపు లను సందర్శించిన కలెక్టర్ మహిళలు,పిల్లలకు ఆరోగ్యం సంరక్షణకు మెడికల్ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ లోని మోతి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం, మరియు నవాబ్ పేట పి.హెచ్.సి.లో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను కలెక్టర్ సందర్శించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మెడికల్ క్యాంపుల ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్ చేత పరీక్షలు నిర్వహించి వారికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. ఓ.పి లో వచ్చే కేసుల గురించి వైద్య అధికారి అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ లో డెంగు కేస్ లు ఎన్ని వచ్చాయి ? అని అడిగారు ఈ నెలలో డెంగ్యూ కేస్ లు రెండు వచ్చాయని తెలిపారు. ఏ ఏరియా నుండి వచ్చాయి? సంజయ్ నగర్ నుండి వచ్చాయి అని చెప్పారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం మంగళ వారం ఈ. ఎన్.టి స్పెషలిస్ట్ డాక్టర్ సీనియర్ సిటిజన్ లకు పరీక్షలు నిర్వహించి హియరింగ్ ఎయిడ్స్ కొరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రిఫర్ చేసినట్లు తెలిపారు.నవాబ్ ఆరోగ్య ఉప కేంద్రంలో పేటలో ఏ ఏ కేసులు ఎక్కువగా వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో .మెడికల్ క్యాంపులో జనరల్ మెడిసిన్ ఎం .డి.. డాక్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బి.పి., షుగర్ రోగులు వైద్య చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ తో పాటు డిప్యూటీ డి. ఎం.హెచ్. ఓ డా శశి, కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

### – తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో వేడుకలు

వేములవాడ, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు స్థానిక సంబవాంగ్ పార్క్ లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా అత్యంత కోలాహలంగా కన్నుల పండుగగా బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ సాంప్రదాయ పాటలతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఆటపాటలతో ఎంతో హుషారుగా వేడుకలు అంబరాన్నంటాయి.

భారతదేశం నుండి వచ్చిన స్థానికుల తల్లిదండ్రులు, బంధువులు కూడా ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ సంబరాల్లో సింగపూర్ స్థానికులతో పాటు ఎంతో మంది అతిథులు ఎన్నారైలు 3000 మంది వరకు పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ వేడుకలలో పాల్గొన్న అంతర్జాతీయ శ్రీ కృష్ణ మందిరం, సింగపూర్ లో నివసిస్తున్న తెలుగు వారందరికీ స్థానికులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తు దశాబ్దానికి పైగా సింగపూర్ లో బతుకమ్మ పండుగకు విశేష ఆదరణ కలుగజేయడం ద్వార బతుకమ్మ వైభవాన్ని చాటిచెప్పుతూ తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ చరిత్రలో నిలిచిపోవడం జరిగిందని సొసైటీ సభ్యులు అన్నారు. ఇతర సంస్థలు కూడా బతుకమ్మ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సంబరాలు విజయవంతంగా జరుగుటకు సహాయ సహకారాలు అందించిన దాతలకు పేరు పేరున ప్రతి ఒక్కరికి టీసీఎస్ఎస్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ కేటగిరీ కార్పొరేట్ మరియు వ్యక్తిగత దాతలను శాలువాలతో సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఆడపడుచులు బతుకమ్మలని పోటా పోటీగా చాలా అందంగా అలంకరించి బతుకమ్మలని పేర్చి తీసుకొచ్చారు. బతుకమ్మని పేర్చి తెచ్చిన ప్రతి ఆడపడుచుని రెడ్ కార్పెట్ పై స్వాగతించి తనిష్క్ జ్యూవెల్లర్స్ వారి గిఫ్ట్ హాంపర్ని బహుమతిగా అందచేయడం జరిగింది. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 11 బతుకమ్మలకు, ప్రత్యేక సాంప్రదాయ ఉత్తమ వస్త్రధారణలో ముస్తాబైన ముగ్గురు ఆడపడుచులకు సౌజన్య డెకార్స్ వెండి వస్తువులు, బిఎస్కే కలెక్షన్స్ సారీస్, కెవస్ పట్టు ఫ్యాషన్స్ సారీస్ మరియు వియోమి ఫ్యాషన్స్ సారీస్ ప్రత్యేక బహుమతులు అందజేశారు.







## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసిన బిజెపి నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 30 : భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురామ్ ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ను కలిసి బోయిన్పల్లి మండల ప్రజలందరి తరఫున దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిబండి సంజయ్ కుమార్ ను బోయిన్పల్లి మండల అభివృద్ధి పనుల నిధుల కోసం అడుగగా, తను సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. అదేవిధంగా బోయిన్పల్లి మండల కేంద్రంలోని ZPHS హైస్కూల్ , కొదురుపాక గ్రామంలోని ZPHS హై స్కూల్, విలాసాగర్ గ్రామంలోని ZPHS హైస్కూల్ లోని ప్రహరీ గోడలు మరియు అదనపు తరగతుల గదుల నిర్మాణం కొరకై నిధులు అడగగా సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, గుడి రవీందర్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, కొండం శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్, బోగోజి గంగాధర్ చారి, మిరియాల శరత్ చంద్రారెడ్డి, సారంపల్లి రాజు, అమిరిశెట్టి గంగయ్య, జనగాం లక్ష్మణ్, కిరణ్ ,వేణు, వినయ్ ,మినుకుల శ్రీనివాస్ , ముసుకు విజయేందర్ రెడ్డి, నడిగొట్టు శ్రీనివాస్, గడ్డమీది నరేష్ , రమేష్, ధర్మేంద్ర, అజయ్, నవీన్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొల్లూరు గ్రామం నుండి ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి

### ఎంపీడీవో జయరాం నాయక్ వినతి పత్రం అందజేత

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 30 : (జడ్చర్ల)నవాబు పేట మండలం కొల్లూరు గ్రామం నుండి సామాజిక కార్యకర్త డప్పు బాల కిష్టయ్య, కొల్లూరు గ్రామపంచాయతీ ఎస్సీ రిజర్వేషన్ అమల్లో అవకతవకలు జరిగాయని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామ పంచాయతీ దగ్గర ధర్నా నిర్వహించారు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ కావడం మొదటిసారి అయినా కూడా ఎస్సీ రిజర్వేషన్ మార్పులు చేయడం సమన్యాసం కాదని గత 50 సంవత్సరాల నుండి ఎస్సీ సామాజిక వర్గానికి సర్పంచి పదవి ఎప్పుడు కూడా ఇవ్వడం జరగలేదు కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్లు ఎస్సీలకు ఖరారైన నేపథ్యంలో మళ్లీ ఎస్టి సామాజిక వర్గానికి ఖరారు చేయడం జరిగింది కావున ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జిల్లా అడిషనల్ కలెక్టర్కు వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డప్పు బాలకృష్ణయ్య మాట్లాడుతూ మాదిగలకు కొల్లూరు పంచాయతీలో రెండువేల మంది జనాభా కలదు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని అంబేద్కర్ కమిటీ సభ్యులు సంబంధించి అధికారులకు వినతిపత్రం సమర్పించారు ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఎస్సీ మాదిగలకు తగిన న్యాయం చేయాలని కొల్లూరు సి కమ్యూనిటీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, కావలి గణేష్, ఆంజనేయులు, మల్లేష్, యాదయ్య, నరసింహులు, రాములు, యాదయ్య, అంజయ్య, గ్రామం సి కమ్యూనిటీ యువకులు పాల్గొన్నారు

## యన్మన్ గండ్ల గ్రామం నుండి ఎంబిబిఎస్ ఉద్యోగం సాధించిన జుర్కి సాత్విక



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా (ప్రతినిధి) సెప్టెంబర్ 30 : నవాబు పేట మండలంలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన జుర్కి సాత్విక,మొట్టమొదటిసారిగా ఆమ్లెట్ విలేజ్ అయిన రుక్కంపల్లి నుంచి ఎంబిబిఎస్ కు ఎన్నిక అయింది మండల సీనియర్ పాత్రికేయులు నమస్తే తెలంగాణ రిపోర్టర్,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జుర్కివెంకట్ రాములు,జుర్కివిజయల కూతురు సాత్విక నీట్ 2025మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 3035ర్యాంకు సాధించి,ప్రస్తుతం వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది..నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సాత్విక ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల మండలంలోని వివిధ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు,విద్యావంతులు,మేధావులు,జర్నలిస్టులు,రుక్కంపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## సద్దుల బతుకమ్మ విజేతలకు బహుమతులు ప్రధానం

నాగార్జునసాగర్ సెప్టెంబర్:30 వాయిస్ టుడే ప్రతినిధి: అందంగా పూలతో బతుకమ్మను పేర్చిన మహిళలకు ఉత్సవ నిర్వాహకులుబహుమతులను అందజేశారు. పైలాన్ కాలనీలో సోమవారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలలో విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు,బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి అందంగా పూలతో బతుకమ్మను తయారుచేసిన మహిళల జాబితాలలో మొదటి బహుమతి స్వాతి,రెండవ బహుమతి లలిత,మూడో బహుమతి భారతి,కి అందజేశారు,ఈ బహుమతులను గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మల్లికార్జున,రమణ,పద్మ,బుజ్జిబాబు,మధిర రాములు,శ్రీను,తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు,ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి సంవత్సరము బతుకమ్మ సంబరాలను పైలాన్ బస్టాండ్ స్టేజి పైన ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం చాలా సంతోషకరమని అన్నారు.

## టికెట్ కోసం ఆధార్ అడిగినందుకు.. ఆర్టీసీ బస్సు కింద పడుకుని మహిళ హల్‌చల్




చుంచుపల్లి: ఉచిత బస్సు టికెట్ కోసం ఆధార్ చూపించాలని అడిగిన ఆర్టీసీ కండక్టర్‌పై ఓ మహిళ హల్‌చల్ చేసింది. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్‌లో చోటుచేసుకుంది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచాయతీకి చెందిన బోయ చిట్టి (36) మద్యం తాగి కొత్త గూడెం బస్టాండ్‌లో ఖమ్మం వెళ్లే బస్సు ఎక్కింది. ఉచిత బస్సు టికెట్ కోసం ఆధార్ కార్డు చూపించాలని కండక్టర్ ఆమెను అడిగారు. తన దగ్గర ఆధార్ లేదని వాదనకు దిగడంతో మహిళను విద్యానగర్‌లో బస్సు నుంచి కిందికి దించారు. తనని బస్సు నుంచి కిందికి దింపుతారా అని మహిళ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బస్సు కింద పడుకొని హల్‌చల్ చేసింది. దీంతో పోలీసులు అక్కడి చేరుకుని ఆమెను పీఎస్‌కు తరలించారు. కుటుంబసభ్యులను పిలిపించి మందలించి ఆమెను వదిలేశారు.

